# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# కరీంనగర్

మంగళవారం 4 జూలై 2023
TUESDAY, JULY 4, 2023
KARIMNAGAR
పేజీలు : 16
PAGES


కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడ్ పల్లె దవాఖానలో గర్భిణీని పరీక్షిస్తున్న డాక్టర్ శోభ



జిల్లాల వారీగా పల్లె, బస్తీ దవాఖానల సంఖ్య

| జిల్లా | పల్లె | బస్తీ |
|---|---|---|
| కరీంనగర్ | 97 | 4 |
| జగిత్యాల | 102 | 2 |
| సిరిసిల్ల | 61 | 2 |
| పెద్దపల్లి | 66 | 4 |
| మొత్తం | 326 | 12 |

..మధ్యపేజీలో

## ఇంటి ముంగిటకే సర్కారు వైద్యం

- ప్రజల చెంతకే ప్రభుత్వ సేవలు
- పల్లె, బస్తీ దవాఖానలతో తీరిన చింత
- సద్వినియోగం చేసుకుంటున్న ప్రజలు
- ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 326 పల్లె దవాఖానలు
- మరో 12 బస్తీ దవాఖానలు

ఒకప్పుడు చిన్న జ్వరం వచ్చినా ఎక్కడో మండల కేంద్రాల్లోని పీహెచ్‌సీలకో, పట్టణాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ దవాఖానలకో వెళ్లాల్సి వచ్చేది. దీంతో దూర భారంతోపాటు అధిక ఖర్చు, సమయం వృథా అయ్యేది. స్వరాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం పల్లె, బస్తీ దవాఖానల పేరుతో వైద్య సేవలను ప్రజలకు ముందుకు తెచ్చింది. అందులో భాగంగా ఒక మెడికల్ అధికారి, ఇద్దరు ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లను అందుబాటులో ఉంచింది. జ్వరం, బీపీ, షుగర్ వంటి 14 రకాల పరీక్షలు నిర్వహిస్తూ 105 రకాల మందులను అందిస్తున్నది. ప్రతి రోజూ 50 మంది రోగులకు ఓపీ నిర్వహిస్తుండగా, తమ ముంగిటికే ప్రభుత్వ వైద్యం రావడంతో గ్రామాలు, బస్తీల్లో ఉండే పేదలు పూర్తిగా సద్వినియోగం చేసుకుంటున్నారు. కాగా, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 326 పల్లె, 12 బస్తీ దవాఖానలను అందుబాటులోకి తీసుకు వచ్చారు.

**- కరీంనగర్, జూలై 3 (నమస్తే తెలంగాణ)**

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం గోలివాడలోని పార్వతీ పంపు హౌస్‌లో ఎత్తిపోస్తున్న పంపులు



## కరువు తీర్చేలా
# కాళేశ్వరం పరవళ్లు

### సీఎం కేసీఆర్ ఆదేశాలతో ఎత్తిపోతలు షురూ

- లింక్ -1లో 14, 2లో 3 పంపుల ద్వారా ఎదురెక్కుతున్న జలాలు
- బాసర వద్ద గోదావరి ఇన్‌ఫ్లో జీరో
- కాళేశ్వరం వద్ద ప్రాణహిత నుంచి 27,710 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో
- మోటర్ల ప్రారంభంతో శ్రీరాజరాజేశ్వర జలాశయం వైపు పరుగులు
- వర్షాభావ పరిస్థితుల్లో స్పష్టంగా కనిపిస్తున్న ప్రాజెక్టు ఫలితం

.. IVలో



ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో కాళేశ్వర ప్రాజెక్టు ఫలితం స్పష్టంగా కనిపిస్తున్నది. గోదావరి ఎగువన చుక్క నీరు లేకపోవడం, దిగువన కాళేశ్వరం వద్ద ప్రాణహిత ద్వారా గోదావరిలోకి 27,710 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండడం.. ఎత్తిపోతల అవసరాన్ని నొక్కి చెబుతున్నది. సీఎం కేసీఆర్ ఆదివారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించిన మరుసటి రోజు నుంచే అధికారులు ప్రాజెక్టులోని లింక్-1, 2లలో పంప్‌హౌస్‌లలో 17 మోటర్లను ఆన్ చేసి ఎత్తిపోతలను ప్రారంభించారు. దీంతో కాళేశ్వరం నుంచి పంపుల ద్వారా ఉప్పొంగుతూ గోదావరి శ్రీరాజరాజేశ్వర జలాశయానికి పరుగులు పెడుతున్నది.

**- పెద్దపల్లి, జూలై 3(నమస్తే తెలంగాణ)/ రామడుగు**

## ప్రమాదాల నివారణకు రోడ్ సేఫ్టీ కమిటీలు

మాట్లాడుతున్న ఎస్పీ అఖిల్ మహాజన్



- రాష్ట్రంలోనే మొదటిసారిగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో వినూత్న కార్యక్రమం
- గ్రామానికి ఐదుగురు చొప్పున రోడ్ సేఫ్టీ విలేజ్ కమిటీలు
- రహదారుల వెంట 200 మందితో హైవే కమిటీలు
- యాక్సిడెంట్ల సమయంలో క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందించేలా శిక్షణ
- ప్రాణాలు కాపాడిన వారికి అవార్డులు
- ప్రథమ చికిత్స ప్రాణం పోస్తుంది : ఎస్పీ అఖిల్ మహాజన్

.. IVలో



అంజన్న ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే రవిశంకర్ దంపతులు

## కొండగట్టు క్షేత్రంలో గిరి ప్రదక్షిణ

పౌర్ణమి సందర్భంగా కొండగట్టు ఆంజనేయస్వామి క్షేత్రంలో గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని చిలుకూరులోని వేంకటేశ్వరస్వామి ఆలయ పూజారి ఆత్మారాం సురేశ్ మహారాజ్ నేతృత్వంలో నిర్వహించగా, చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ దంపతులు ప్రారంభించారు. ఆధ్యాత్మికత ఉట్టిపడేలా అరుణాచలం తరహాలో కొండగట్టులో ఈ కార్యక్రమాన్ని చేపట్టి మూడోసారి నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం గిరిప్రదక్షిణలో పాల్గొన్నారు. తర్వాత స్వామివారి సన్నిధానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.**- మల్యాల, జూలై 3**

## పట్టు వైపు.. రైతుల చూపు

- తక్కువ శ్రమతో అధిక లాభాలు
- ప్రతినెలా ఆదాయం
- పది మందికి ఉపాధి
- 268 ఎకరాల్లో మల్బరీ తోటల సాగు

.. 2లో

## రైస్‌మిల్ గుమాస్తా.. మినీ ఇండస్ట్రీకి ఓనర్

- వేములవాడలో మొలలు, కంచె తయారీ పరిశ్రమ
- మరో 20 మందికి ఉపాధి

..మధ్యపేజీలో



.. IVలో

### ఏడ్చిన అంబవ్వే స్వీట్లు తినిపించింది

ఇటీవల మాలోత్ అంబవ్వ అనే మహిళా రైతు తన ఇద్దరు కుమారులు రవి, నబ్యా పండించిన పంట నేల రాలడంతో బోరున విలపించింది. రాలిన పంట భూమికి పట్టా లేకపోవడంతో పరిహారం అందదని వెకివెక్కి విలపించింది. సోమవారం అంబవ్వ పోడు పట్టాలివ్వబోతున్నట్లు తెలిసి సర్పంచ్ సునీతకు స్వీట్లు తినిపించి సంబురంలో మనిగితేలింది.

## స్వయంపాలన.. పోడుకు పట్టా

- ప్రగతి పథంలో గుంటపల్లి చెరువు తండా
- నాలుగేండ్ల కిందట పంచాయతీగా అవతరణ
- వేగంగా అభివృద్ధి పనులు • అర్హులందరికీ సంక్షేమ ఫలాలు • ఆనందంలో 'గిరి' జనులు